

తెహల్కా
ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 249 శనివారం 10 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-



ఇక నుంచి కేటీఆర్ మమ్మల్ని గోకకపోయినా..

నేను గోకుతూనే ఉంటా!

కేటీఆర్ బాగోతాలను ప్రతీ వారం సీరియల్‌లా బయటపెడతానన్న వెంకట్ బల్మూర్
ఆయన ఇంటికి, పార్టీ ఆఫీసుకు 'గోకుడు మందు' పంపిస్తున్నట్లు వెల్లడి
డెక్కన్ సెరాయ్ హోటల్ వ్యాపారంపై విచారణ జరపాలని డిమాండ్
ఓ సినీ నటితో చేసిన చాటింగ్‌ను కేటీఆర్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్న
కేసీఆర్, కేటీఆర్ మధ్య మాటలు లేవని, మధ్యవర్తిత్వం జరుగుతోందని వ్యాఖ్య

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ వెంకట్ బల్మూర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యవహారశైలిపై సంచలన ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై ప్రతీ వారం ఒక సీరియల్ లాగా ఆయన బాగోతాలను బయటపెడతానని హెచ్చరించారు. "ఇక నుంచి కేటీఆర్ మమ్మల్ని గోకకపోయినా, నేను గోకుతూనే ఉంటా" అని వ్యాఖ్యానించిన బల్మూర్, కేటీఆర్ ఇంటికి, పార్టీ ఆఫీసుకు 'గోకుడు మందు' (ఇచ్ గార్డ్) పంపిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట్ బల్మూర్ మాట్లాడుతూ.. తాము కేటీఆర్ **మిగతా2లో**

జీవో 59పై
మంత్రి పొంగులేటి ప్రకటన..



- జీవో 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం
- సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి
- దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి

తెలంగాణలో జీవో 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు **మిగతా2లో**

అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా?



- ట్యాంక్‌బండ్, చెరువులు, పార్కుల వద్ద కేక్ కటింగ్‌లు చేయొద్దని సూచన
- ట్యాంక్‌బండ్ ప్రమాదంలో చిన్నారి, ఆమె బంధువు మృతి
- రోడ్లపై వేగంగా వెళ్లే వాహనాలతో ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిక
- ఇళ్లలో లేదా సురక్షిత ప్రదేశాల్లోనే పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలని సూచన
- ట్యాంక్‌బండ్‌పై వేడుకలు నిషేధించినట్లు తెలిపిన పోలీస్ కమిషనర్

అర్ధరాత్రి వేళ రోడ్లపై పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. **మిగతా2లో**



ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది

2

అధికారంలో ఉన్నవారికి ఈసీ రక్షణ కవచం కాదన్న హరీశ్
సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



భద్రతా వలయంలో ఢిల్లీ!

అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా..

సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు
ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు
57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైళ్ల సర్వీసులు రద్దు
జంతర్ మంతర్ వద్ద నిరసనకు పోలీసుల అనుమతి నిరాకరణ
పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షలు

ప్రధాన ఎన్నికల కమిష నర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ **మిగతా2లో**

ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

- ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి
- రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ
- ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటు



'సర్' అక్రమాలపై సుప్రీం విచారణ జరపాలి
సీఈసీ రాజీనామా చేయాలి



సర్ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయన్న కేటీఆర్
బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఓట్లు తొలగించారని ఆరోపణ
సీఈసీకి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నిరసన

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ధ్వజమెత్తారు. జరిగిన అక్రమాలపై తీవ్ర స్థాయిలో స్పం దించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు **మిగతా2లో**

భారత్‌ను 'స్పేస్ పవర్'గా మార్చిన 8 చారిత్రాత్మక మిషన్లు



- 1975లో తొలి ఉపగ్రహం ఆర్యభట ప్రయోగం
- ఇన్‌శాట్‌తో టీవీ, సమాచార సేవలకు ఊతం
- పీఎస్ఎల్వీతో పెరిగిన భారత్ ప్రయోగ సామర్థ్యం
- చంద్రయాన్-1తో చంద్రుడిపై నీటి ఆనవాళ్లకు ఆధారాలు
- మంగళయాన్‌తో అంగారకుడి కక్ష్యలోకి భారత్
- ఆదిత్య ఎల్1తో సూర్యుడిపై పరిశోధనలు

'భారత అంతరిక్ష పరిశోధన సంస్థ' (ఇస్రో) ప్రయాణం ఎన్నో అద్భుత విజయాలతో సాగుతోంది. 1975లో తొలి ఉపగ్రహం ఆర్యభటను ప్రయోగించిన భారత్.. ఇప్పుడు చంద్రుడిపై పరిశోధనలు, అంగారకు డి అన్వేషణ, సూర్యుడి అధ్యయనం చేసే **మిగతా2లో**

జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన..

తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు. ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జారీ చేసిన కన్వేయన్స్ డీడ్‌లపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని పొంగులేటి వెల్లడించారు. సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఏ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని... 10 నుంచి 12 రకాల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 22-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.

ఇక నుంచి కేటీఆర్ మమ్మల్ని గోకకపోయినా.. నేను గోకుతూనే ఉంటా!

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ వెంకట్ బల్మూర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యవహారశైలిపై సంచలన ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై ప్రతీ వారం ఒక సీరియల్ లాగా ఆయన బాగోతాలను బయటపెడతానని హెచ్చరించారు. "ఇక నుంచి కేటీఆర్ మమ్మల్ని గోకకపోయినా, నేను గోకుతూనే ఉంటా" అని వ్యాఖ్యానించిన బల్మూర్, కేటీఆర్ ఇంటికి, పార్టీ ఆఫీసుకు 'గోకుడు మందు' (ఇచ్ గార్డ్) పంపిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట్ బల్మూర్ మాట్లాడుతూ.. తాము కేటీఆర్ బాగోతాలు బయటపెడితే, బీఆర్ఎస్ నేతలు తమ ముఖ్యమంత్రిపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. 2019 నుంచి 2022 మధ్య ఓ సినీ నటితో జరిపిన సోషల్ మీడియా సంభాషణలను కేటీఆర్ ఎందుకు డిలీట్ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ హోటల్ వ్యాపార రహస్యాలు ప్రజల ముందు ఉంచాలన్నారు. "2015లో రూ.5 కోట్లుగా ఉన్న డెక్కన్ సెరాయ్ హోటల్ షేర్ విలువ, పదేళ్లలో రూ.175 కోట్లకు ఎలా పెరిగింది? ఈ అంశంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ కోరతాం" అని స్పష్టం చేశారు. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పే కేటీఆర్, పాస్‌పోర్ట్ సీజ్ చేయాలన్న పోలీసుల అభ్యర్థనపై కోర్టును ఎందుకు ఆశ్రయించారని బల్మూర్ ప్రశ్నించారు. కేటీఆర్ చెప్పేవి నీతి మాటలని, చేసేవి అవినీతి పనులని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్‌ను అరికట్టేందుకు కృషి చేస్తుంటే, కేటీఆర్ డ్రగ్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుతున్నారని తీవ్ర ఆరోపణ చేశారు. తాను చెప్పేవన్నీ అబద్ధాలైతే కేటీఆర్ లైవ్‌లోకి వచ్చి వాస్తవాలు చెప్పాలని, డ్రగ్ టెస్టుకు సిద్ధమని ప్రకటించాలని సవాల్ విసిరారు. ప్రస్తుతం కేసీఆర్ కూడా కేటీఆర్‌తో మాట్లాడటం లేదని, తండ్రీకొడుకుల మధ్య పంచాయతీని నవీన్ రావు తండ్రి కొండల్ రావు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని బల్మూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఎందుకు ఎవరితో కలవడం లేదో బీఆర్ఎస్ మిత్రులు కూడా ఆలోచించాలని ఆయన సూచించారు. అంతేకాకుండా, ఫాంహౌస్ లో కేటీఆర్ కు రహస్య ట్రీట్ మెంట్ అంటూ సంచలన ట్వీట్లు కూడా చేశారు.

ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం అలవాటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ పనితీరులో ఒక వింత, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. వారికి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా? అని ప్రశ్నించారు. ఫలితాలు వ్యతిరేకంగా వస్తే రాజ్యాంగ సంస్థలపై విష ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనప్పుడల్లా ఎన్నికల సంఘం, కాగ్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ వంటి రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం అలవాటుగా మార్చుకుందని ఆయన ఆరోపించారు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు, రాజ్యాంగ సంస్థలు అవినీతిమయమయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలకు దిగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ కీలకమైన సంస్థలపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే కాంగ్రెస్ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా..

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 20,000 మందికి పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించి, దేశ రాజధానిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఈరోజు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. భద్రతా చర్యల్లో భాగంగా, ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని పోలీసులు మెట్రో అధికారులను కోరారు. అలాగే, న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే పలు రైళ్లను ఈరోజు రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. జంతర్ మంతర్ పరిసరాల్లో సీసీటీవీలు, ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘాను కట్టుదిట్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఈసీ కార్యాలయం వద్ద ఇప్పటికే ఉన్న జడ్ం భద్రతతో పాటు భారీగా భద్రతను పెంచారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వస్తున్న తమ కార్యకర్తలను నాగ్‌పుర్, భోపాల్ వంటి నగరాల్లోనే పోలీసులు అడ్డుకుంటున్నారని సీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.

భారత్‌ను 'స్పేస్ పవర్'గా మార్చిన 8 చారిత్రాత్మక మిషన్లు

'భారత అంతరిక్ష పరిశోధన సంస్థ' (ఇస్రో) ప్రయాణం ఎన్నో అద్భుత విజయాలతో సాగుతోంది. 1975లో తొలి ఉపగ్రహం ఆర్యభటను ప్రయోగించిన భారత్.. ఇప్పుడు చంద్రుడిపై పరిశోధనలు, అంగారకుడి అన్వేషణ, సూర్యుడి అధ్యయనం చేసే స్థాయికి చేరింది. ఉపగ్రహ సాంకేతికతతో మొదలైన ఈ ప్రయాణం.. ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. అక్టోబర్ 4 నుంచి 10 వరకు 'ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు' జరుగుతున్న నేపథ్యంలో ఇస్రో సాధించిన ఎనిమిది కీలక మైలురాళ్లపై ఓ లుక్కేద్దాం.

1. ఆర్యభట: భారత అంతరిక్ష ప్రయాణానికి తొలి అడుగు

1975 ఏప్రిల్ 19న ఆర్యభట ఉపగ్రహాన్ని భారత్ ప్రయోగించింది. ఇస్రో రూపొందించిన ఈ ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ సహకారంతో అంతరిక్షంలోకి పంపారు. ఎక్స్-రే ఖగోళ శాస్త్రం, సూర్యుడి అధ్యయనం, వాతావరణంపై పరిశోధనలకు ఇది ఉపయోగపడింది. భారత అంతరిక్ష పరిశోధనలకు ఇదే పునాది వేసింది.

2. ఇన్‌శాట్: ప్రజలకు చేరువైన అంతరిక్ష సాంకేతికత

ఇన్‌శాట్ ఉపగ్రహ వ్యవస్థ దేశంలో టెలికమ్యూనికేషన్లు, టీవీ ప్రసారాలు, వాతావరణ అంచనాలు, విద్యా కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడింది. అంతరిక్ష సాంకేతికతను సామాన్య ప్రజల అవసరాలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించింది.

3. పీఎస్ఎల్వీ: ఇస్రోకు నమ్మకమైన రాకెట్

'పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్' (పీఎస్ఎల్వీ) 1994లో తొలి విజయవంతమైన ప్రయోగం తర్వాత ఇస్రోకు ప్రధాన రాకెట్‌గా ఎదిగింది. భారత ఉపగ్రహాలతో పాటు విదేశీ ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. చంద్రయాన్-1, మంగళయాన్ ప్రయోగాల్లోనూ కీలక పాత్ర పోషించింది.

4. చంద్రయాన్-1: చంద్రుడిపై నీటి ఆనవాళ్లకు ఆధారాలు

2008 అక్టోబర్ 22న భారత్ తొలి చంద్రయాన్ ప్రయోగాన్ని చేపట్టింది. ఇందులో 11 శాస్త్రీయ పరికరాలు ఉన్నాయి. చంద్రుడి ఉపరితలాన్ని పరిశీలించిన ఈ మిషన్.. అక్కడ నీటి అణువులు, హైడ్రాక్సిల్ ఆనవాళ్లపై కీలక ఆధారాలను అందించింది. చంద్రుడిపై నీటి ఉనికిపై శాస్త్రవేత్తల అవగాహనను ఇది మార్చింది.

5. మంగళయాన్: అంగారకుడి కక్ష్యలోకి భారత్

2013లో ప్రయోగించిన మార్స్ ఆర్బిటర్ మిషన్.. మంగళయాన్‌గా ప్రసిద్ధి చెందింది. తొలి ప్రయత్నంలోనే అంగారకుడి కక్ష్యలోకి చేరిన భారత్.. ఈ ఘనత సాధించిన తొలి ఆసియా దేశంగా నిలిచింది. అంగారకుడి ఉపరితలం,వాతావరణంపై అధ్యయనం చేయడంలో ఈ మిషన్ కీలకమైంది.

6. చంద్రయాన్-2: వైఫల్యంలోనూ విలువైన పరిశోధనలు

2019 జూలై 22న ప్రయోగించిన చంద్రయాన్-2లో ఆర్బిటర్, ల్యాండర్, రోవర్ ఉన్నాయి. ల్యాండర్ చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ సాధించలేకపోయినా.. ఆర్బిటర్ తన పరిశోధనలను కొనసాగించింది. చంద్రుడి ఉపరితలానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని అందించింది. ఈ అనుభవం తర్వాతి చంద్రయాన్-3 మిషన్‌కు ఉపయోగపడింది.

7. చంద్రయాన్-3: చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్

2023 ఆగస్టు 23న చంద్రయాన్-3 ల్యాండర్ చంద్రుడిపై విజయవంతంగా దిగింది. దీంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ సాధించిన నాలుగో దేశంగా భారత్ నిలిచింది. చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతానికి సమీపంలో ల్యాండర్, రోవర్ శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించాయి. ఈ విజయంతో ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్ స్థానం మరింత బలపడింది.

8. ఆదిత్య ఎల్1: సూర్యుడి రహస్యాలను తెలుసుకునే యత్నం

2023 సెప్టెంబర్ 2న ఇస్రో ఆదిత్య ఎల్1ను ప్రయోగించింది. ఇది భారత్ చేపట్టిన తొలి అంతరిక్ష ఆధారిత సూర్యుడి పరిశీలన మిషన్. భూమికి సుమారు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉండి సూర్యుడి వెలుపలి పొరలు, సౌర గాలులు, సౌర తుపాన్లను అధ్యయనం చేయడం దీని లక్ష్యం. ఆర్యభటతో మొదలైన భారత అంతరిక్ష ప్రయాణం.. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్, సూర్యుడి అధ్యయనం వరకు విస్తరించింది. శాస్త్రీయ పరిశోధనలతో పాటు సమాచార వ్యవస్థలు, వాతావరణ అంచనాలు, అంతరిక్ష సాంకేతికతలో స్వావలంబన సాధించడంలో ఇస్రో కీలక పాత్ర పోషిస్తోంది.

ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, నియామకాలపై వస్తున్న ప్రశ్నలతో రాజ్యాంగ పునాదులు బలహీనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా సవరణలో (సర్) భాగంగా పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వల్లే ఈసీపై ప్రజలకు నమ్మకం పోతోందన్నారు. "ప్రజాస్వామ్యం అన్నింటికన్నా గొప్పది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడంలో విఫలమైతే, అందుకు బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలి" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 324, 325, 326 ప్రకారం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగాలని గుర్తుచేశారు.

అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా

అర్ధరాత్రి వేళ రోడ్లపై పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్‌బండ్‌తో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి కేక్ కటింగ్‌లు చేయొద్దని స్పష్టం చేశారు. సరదా కోసం చేసే చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి, ఆమె బంధువు ప్రాణాలు కోల్పోయారు. చిన్నారి పుట్టినరోజు వేడుకల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని సజ్జనార్ తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌లో ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని, సంబంధిత ప్రభుత్వ శాఖలతోనూ సమీక్ష నిర్వహించామని వెల్లడించారు. అర్ధరాత్రి వేళ రోడ్లపై పాదచారుల రాకపోకలు తక్కువగా ఉండటంతో వాహనాలు వేగంగా వెళుతుంటాయని సజ్జనార్ హెచ్చరించారు. అలాంటి సమయంలో చిన్నపిల్లలను వెంటబెట్టుకుని రోడ్ల మధ్యకు రావడం ప్రమాదకరమన్నారు. పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఇంట్లో లేదా సురక్షితమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని సూచించారు. ట్యాంక్‌బండ్‌పై వేడుకలు నిర్వహించడంపై ఇప్పటికే జీహెచ్ఎంసీ నిషేధాజ్ఞలు ఉన్నాయని గుర్తుచేశారు. పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ, వేడుకల కోసం అక్కడికి వచ్చే వారిని వెనక్కి పంపిస్తున్నా, మళ్లీ అర్ధరాత్రి వేడుకలకు వస్తుండటంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని పేర్కొన్నారు. క్షణకాలపు ఆనందం కోసం విలువైన ప్రాణాలను కోల్పోవద్దని, ఇకపై ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల్లో అర్ధరాత్రి వేడుకలు నిర్వహించవద్దని నగరవాసులకు విజ్ఞప్తి చేశారు.

'సర్' అక్రమాలపై సుప్రీం విచారణ జరపాలి..

సీఈసీ రాజీనామా చేయాలి: కేటీఆర్



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పక్రియలో భారీ అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. జరిగిన అక్రమాలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి, సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే సమయంలో, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగానికి మించింది ఏదీ లేదని, ఏ ఒక్క భారత పౌరుడి ఓటు హక్కును హరించలేరని ఆయన స్పష్టం చేశారు. ఒక వ్యక్తిని కాపాడటం కోసం 140 కోట్ల మంది భారతీయుల హక్కులను ఎలా కాలరాస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కును బలహీనపరిచే కుట్రలపై న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. SIR ప్రక్రియలో భాగంగా, ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో భారీ ఎత్తున ఓటర్ల పేర్లను తొలగించారని ఆయన ఆరోపించారు. మరోవైపు, రేపు హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రకటించింది. ఈ ఆందోళనలను భవిష్యత్తులో ఢిల్లీకి కూడా విస్తరిస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి.

సంపాదకీయం

క్యూబా ప్రభుత్వంలో చేగువేరా



అయాచిత భద్రజీవితాన్ని కాలదన్నుకుని ముళ్ల కిరీటాన్ని తలకెత్తుకున్న త్యాగజీవులకు బుద్ధుని కాలం నుంచి భూగోళంలో కొదవలేదు. అలాంటి మహానుభావులలో చేగువేరాది ఒక విశిష్ట స్థానం. నిస్వార్థంగా... పలు దేశాల్లోని ప్రజల విముక్తి కోసం, అక్కడి పీడిత ప్రజలకు సౌకర్యవంతమైన జీవితాన్ని కలిగించటం కోసం కాంగో, పెరూ, గ్వాటెమాలా, క్యూబా, బొలీవియా దేశాల్లో గెరిల్లా పోరాటాలకు నాయకత్వం వహించారు. ఆ క్రమంలో క్యూబా పోరాటం విజయవంతమై తనకు మంత్రి పదవితో పాటు, అనేక ప్రధాన పదవులు లభించినా వాటిని వదిలేసి బొలీవియా విముక్తి కోసం అడవుల్లో, కొండల్లో గెరిల్లాలతో కలిసి పోరాడారు. నీరు, ఆహారం, స్థానిక ప్రజల మద్దతు లేక బొలీవియా సైన్యానికి, అమెరికా సీఐఏ ఏజెంట్లకు చిక్కి, 39 సంవత్సరాల వయస్సులోనే హత్యకు గురైన విశ్వనరుడు చేగువేరా.అక్టోబర్ 9న అమరుడైన చేగువేరాది అర్జెంటీనా దేశం. క్యూబా విప్లవంలో పాల్గొన్న ఏకైక విదేశీయుడు. ఈ కారణంగా ఉద్యమపథంలో కొన్నిసార్లు అవమానాలకు గురయ్యారు. విప్లవం విజయవంతమైన తర్వాత ఏర్పడ్డ ప్రభుత్వం 1959 ఫిబ్రవరి 7న ఒక చట్టం చేసింది. విదేశాల్లో పుట్టి పెరిగినా, సంవత్సరకాలానికి పైగా విప్లవోద్యమంలో పనిచేసిన వాళ్లందరికీ క్యూబన్ పౌరసత్వం లభిస్తుందనేది దాని సారాంశం. చేగువేరా కోసమే క్యాస్ట్రో ఈ చట్టం తెచ్చాడని అసమ్మతివాదులు గుసగుసలాడుతున్నా, అది పాక్షికంగానైనా సత్యమే. విప్లవానంతరం ఏర్పడిన క్యాస్ట్రో ప్రభుత్వంలో 'చే' అనేక బాధ్యతలు నిర్వహించారు. సాయుధ దళాల శిక్షణా కేంద్రం డైరెక్టర్‌గా, విప్లవ సేనల విద్యా, సాంస్కృతిక శిక్షణ పర్యవేక్షణ, 'వెర్దే ఒలీవో' అనే పత్రిక బాధ్యత, సినిమా--కళా విభాగాల బాధ్యతలు నిర్వహించారు. లా కబానా మిలటరీ స్థానానికి కమాండర్‌గా, అగ్రేరియన్ రిఫార్మ్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహణ, క్యూబన్ నేషనల్ బ్యాంకు చైర్మన్‌గా, పరిశ్రమల మంత్రిగా ఏకకాలంలో పనిచేశారు. 1960 అక్టోబర్ 13 నుంచి క్యూబాతో సమస్త ఆర్థిక లావాదేవీలు అమెరికా రద్దు చేసుకోగా, చెకోస్లేవియా, రష్యా, చైనా, ఉత్తర కొరియా, తూర్పు జర్మనీ, డమాస్కస్, ఈజిప్టు, అలెగ్జాండ్రియా, ఇండియా, జపాన్, ఇండోనేసియా, సింగపూర్, హాంకాంగ్, సిలోన్ వంటి దేశాల్లో చేగువేరా పర్యటించి క్యూబాకు గట్టి మద్దతు సంపాదిం చారు.ఎంత అలసిపోయినా, అనారోగ్యంతో ఉన్నా సరే, రోజుకు ఆరు గంటలకు మించి విశ్రాంతి తీసుకోకూడదని 'చే' నియమం పెట్టుకున్నారు. ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు నిర్వహించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు అన్ని జీతాలూ తీసుకోవచ్చనే విధానం ఉన్నా, సైనిక కమాండర్‌గా వచ్చే జీతం 440 పెసోలు మాత్రమే తీసుకొనేవారు. ఇంటి అద్దె 50 పెసోలు, వాయిదాల పద్ధతిలో కొనుక్కున్న సెకండ్‌హ్యాండ్ కారుకు 50 పెసోలు పోగా, మిగిలిన దానితోనే కుటుంబాన్ని పోషించుకునేవారు. చివరకు... తాను చదవాలనుకున్న పుస్తకం కొనుక్కోవడానికి కూడా డబ్బులు ఉండేవి కావు. ఈ సంగతి తెలుసుకున్న మిత్రులు, ప్రజలు ఆయనకు రకరకాల పుస్తకాలు బహూకరించేవారు. రోజుకు ఇరవై గంటలు పనిచేస్తున్నా కొత్త సమస్యలు వస్తూనే ఉండేవి. పని పెరుగుతూనే ఉండేది. ఎప్పుడైనా కొంచెం సమయం దొరికితే కూతురు అలైదాతో కలిసి (భార్య పేరు కూడా అలైదానే) సినిమాకి వెళ్లేవారు. ఆయన టికెట్ కొనడానికి థియేటర్ నిర్వాహకులు ఒప్పుకునేవారు కాదు. వారితో తగాదా పడి, చివరకు టికెట్ డబ్బు చెల్లించే లోనికెళ్లేవారు ఆయన. ప్రతిసారీ ఇదే తంతు జరుగుతుండటంతో అసలు సినిమాలకు వెళ్లటమే మానుకున్నారు చేగువేరా.లంచ్ టైంలో క్యాంటీన్ ముందు క్యూలో నిలబడి, ఓ అల్యూమినియం పళ్లెంలో 'చే' తన కోటా భోజనం తెచ్చుకునేవారు. ఆదివారాల్లో స్వచ్ఛంద శ్రమదానంలో అందరితో పోటీపడి పనిచేసేవారు. ఉబ్బసం పేషెంట్ అయిన చేగువేరాకు ధాన్యాన్ని గిడ్డంగుల్లోకి చేర్చే పని దుర్భరంగా ఉండేది. అయినా అవస్థ పడుతూనే పనిచేసేవారు. 'చేగువేరా నివాసం ఒక చిన్న గది. అందులో ఒక వార్డ్‌రోబ్, ఓ టేబుల్, మూడు చెక్క కుర్చీలు ఉండేవి. కిటికీలకు కర్టెన్లుగానీ, టేబుల్‌పై క్లాత్ గానీ లేవు. సీలింగ్ నుంచి షేడ్ కూడా లేని ఒక బల్బు వేలాడుతూ ఉంది' అని రష్యా నుంచి వచ్చిన ఆర్థిక శాస్త్రవేత్త నికోలాయ్ కుదిన్ రాశారు.

సర్ పై బీఆర్ఎస్ మౌనం

-బీజేపీతో లోపాయికారి ఒప్పందమంటూ మహేశ్ ఫైర్

(హైదరాబాద్,అక్టోబర్9తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

బీఆర్ఎస్ నేతలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. SIR ఆందోళనలో బీఆర్ఎస్ ఎక్కడుందని ప్రశ్నించారు. సీఈసీ తప్పిదం చేస్తుంటే హరీశ్ రావు, కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని నిలదీశారు. నిరసన కార్యక్రమం ఎందుకు చేయడం లేదన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఈ-ఫార్ములా కేసులో అరెస్ట్ చేస్తారని, కాళేశ్వరం కేసులో సీబీఐ అరెస్ట్ చేస్తుందని భయమా అని ప్రశ్నించారు. ఉండటానికి ఇల్లు లేదన్న కేటీఆర్‌కు ఫైవ్‌స్టార్ హోటల్స్ ఎలా వచ్చాయని.. ఆయనకు ఇన్ని వేలకోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని నిలదీశారు. SIRప్రక్రియపై దేశ వ్యాప్తంగా బీజేపీ, మిత్ర పక్షాలు తప్ప అన్ని పార్టీలు రోడ్డెక్కాయన్నారు.

-జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించే వరకు నిరసన

'సర్'లో దళితుల, మైనారిటీ, గిరిజనుల ఓట్లు తొలగిస్తున్నారని టీపీసీసీ చీఫ్ ఆరోపించారు. పశ్చిమ బెంగాల్‌లో రోహింగ్యాల పేరుతో మమత బెనర్జీని, బిహార్‌లో ఆర్జేడీని గెలవకుండా ఆపారన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. జ్ఞానేశ్వర్ కుమార్‌ను తొలగించే వరకు నిరసన ర్యాలీలు కొనసాగుతాయని మహేశ్ స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలనుకుంటే 2009లోనే అయ్యేవారని తెలిపారు. శాశ్వతంగా అధికారంలో ఉండాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను తొలగించారని. జ్ఞానేశ్వర్ కుమార్ లాంటి తొత్తులను సీఈసీగా పెట్టుకుందని బీజేపీపై విరుచుకుపడ్డారు.

-ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఫైర్

నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఆగ్రహం



వ్యక్తం చేశారు. ఆయన వాస్తవాలు తెలుసుకోవాలని హితవుపలికారు. ప్రకాశ్ రాజ్ మాట్లాడే దాంట్లో నిజం లేదన్నారు. SIR అంశంలో మొదట స్పందించింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. అర్హుల ఓట్లు కాపాడటమే తమ లక్ష్యమన్నారు. ప్రకాశ్ రాజ్ అంటే గౌరవం ఉందని.. సామాజిక అంశాలపై ఆయన స్పందిస్తారని తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా ఓట్లు కాపాడటమే కాంగ్రెస్ లక్ష్యమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

రాహుల్ జి సంఘర్షకో హమ్ తుమ్హారే సాతే-పట్టణం గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష కొవ్వొత్తులు ప్రదర్శన

తెహెల్కా న్యూస్ భువనగిరి09-10-2026.

రాహుల్ జి సంఘర్షకో హమ్ తుమ్హారే సాతే.పట్టణం గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహం వద్ద సత్యాగ్రహ దీక్ష కొవ్వొత్తుల ప్రద ర్శన సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వ హించారు.వారు మాట్లాడుతూ...సామాన్య ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాజ్యాంగాన్ని చేతబట్టి నిరసన వ్యక్తం చేస్తున్న ప్రియాంక గాంధీ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీ యమని అన్నారు. ప్రజల ఓటు హక్కుప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ చేస్తున్నపోరాటాన్ని చూసి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం భయప డుతోం దన్నారు.కేంద్ర ప్రభుత్వం సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను అడ్డుపెట్టుకొని కాంగ్రె స్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారి ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తోందనీ ఆరోపించారు. ఈ కార్యక్రమంలోపిసిసి జనరల్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్,రా ష్ట్ర కార్యదర్శి సేవాదళ్ పిట్టల బాలరాజ్, డిసిసి జనరల్ సెక్రెటరీ ఎస మజార్,మాజీసేవ దళ్ జిల్లా చైర్మన్ సామల రవీందర్ షాదిఖా నా చైర్మన్ ఎజాజ్ జిల్లా జనరల్ సెక్రెటరీ సేవాదళ్ ఠాకూర్ ప్రకాష్ బండారి రావివర్ధన్ ప్రేమ్ కుమా ర్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పందుల సురేందర్,గ్యాస్ చిన్న పార్టీనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా 13వ వార్షిక మెగా ఈవెంట్స్ అవార్డుల ప్రదానోత్సవం

-విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతం
✓ రంగాల్లోనూ రాణించాలి: అడిషనల్ డీసీపీ నరసయ్య

హైదరాబాదు: అక్టోబర్ 09 తెహెల్కా న్యూస్ ;

అంబర్‌పేట్ డీడీ కాలనీలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో 13వ వార్షిక మెగా ఈవెంట్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ జె. నరసయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా అకాడమిక్ హైట్స్ రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్లు రూపా రెడ్డి, కౌశిక్ రెడ్డి, ప్రిన్సిపల్ సులక్షణ లతో కలిసి క్రీడలు, వివిధ పోటీలు, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు అడిషనల్ డీసీపీ నరసయ్య బహుమతులు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన అలవర్చుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర సృజనాత్మక రంగాల్లోనూ పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, ఓటముల నుంచి పాఠాలు నేర్చుకుని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని



విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని డైరెక్టర్ రూపా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు తమ బహుమతులను అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు, ఉత్సాహభరిత వాతావరణం మధ్య వార్షిక అవార్డుల ప్రదానోత్సవం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలోపాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

పూల పండుగకు స్వాగతం.. రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెహెల్కా న్యూస్ అక్టోబర్ 9అశ్వపురం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ అశ్వాపురం: మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. పాఠశాల ప్రాంగణంలో మహిళా ఉపాధ్యా యులు రంగురంగుల పూలతో బతుక మ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో పాఠశాల ఆవరణలో పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పాల్ దొడ్డ రమేష్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సం స్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని





పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పాటలు పాడుతూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజించడం ద్వారా ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను ఈ పండుగ చాటిచెబుతుందని వివరించారు. తరత రాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందిం చుకోవాలని సూచి ంచారు. ఇలాంటి వేడుకలు విద్యా ర్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్ర ాయాల పట్ల గౌరవాన్ని పెంపొం దిస్తాయని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉపాధ్యా యులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో సందడి చేశారు. సంప్రదాయ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గోవులకు జాతీయ గౌరవం కల్పించాలి

-గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ డిమాండ్

హైదరాబాదు: అక్టోబర్ 09 తెహెల్కా న్యూస్ ;



దేశీయ గోవులకు పూర్తి రక్షణ, సేవ, జాతీయ గౌరవం కల్పించాలని గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. దేశవ్యాప్తంగా గోవధను పూర్తిగా నిషేధించాలని, గోవుకు రాజ్యాంగ హోదా కల్పించాలని డిమాండ్ చేసింది. శివ్ మందిర్ గోషాల, గోవత్ ఫౌండేషన్, లవ్ ఫర్ కౌ ఫౌండేషన్, జాగిర్ధర్ మెమోరియల్ ఫౌండేషన్, తెలంగాణ గోశాల ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హైదర్గూడ లోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీటీడీ మాజీ బోర్డు సభ్యులు స్వామి కమలేష్ మహారాజ్, తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, గౌ భక్త పూజ్య పద్ ప్రకాష్ దాస్ వైదిక్ గురువు డా. అమితాచార్య మహారాజ్‌లు మాట్లాడుతూ గోవుల సేవ కోసం కేంద్ర చట్టం, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, మేత బోర్డు ఏర్పాటు చేసి పశుగ్రాస భద్రతా విధానం అమలు చేయాలని కోరారు. గోవు ఆధారిత వ్యవసాయం, పంచగవ్య ఉత్పత్తులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జూలై 27, అక్టోబర్ 27 తేదీలను గోవుల గౌరవ దినోత్సవాలుగా నిర్వహిస్తూ, ఉదయం 8 నుంచి 8.15 గంటల వరకు విజయ మంత్రాన్ని జపించి, ప్రజల సంతకాలతో వినతి పత్రాలు ప్రభుత్వాలకు సమర్పించాలని పిలుపు నిచ్చారు. వివరాలకు 7288047779, 98494 67807 నెంబర్లలో సంపాదించాలన్నారు. ఈ ప్రచారానికి ఎలాంటి విరాళాలు స్వీకరించబోమని నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాధే మహారాజ్, జస్మత్ పటేల్, ముకేష్ చౌహాన్, ఎంఎం పాలోడ్, అమిత్ అగర్వాల్, అడ్వకేట్ వినోద్, రిదేష్ జాగీర్దార్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

-పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారితో కలసి మన్సురాబాద్ డివిజన్ లో పర్యటించిన-- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్,అక్టోబర్ 09, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ప్రాంతంలో చుట్టుపక్కల దాదాపు ఇరవై కాలనీవాసులచే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి వెంకట నరసయ్య చే కలిసి పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇట్టి డంపింగ్ యార్డ్ నుంచి ప్రతిరోజు దుర్గంధమైన వాసన వస్తుందని సుధీర్ రెడ్డి కి తెలిపారు.అట్టి వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న రక్తం,కొవ్వు పదార్థాలు,మురుగునీటి వల్ల పరిసర కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా వర్షం పడినప్పుడు ఈ వ్యర్థాలు కలుషితమై తీవ్ర దుర్వాసన వెలువడుతోందని దీని కారణంగా 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు శ్వాస సంబంధిత సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,దుర్వాసనను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఆరు కోట్ల రూపాయలతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు.అలాగే ఇక్కడ చెత్త వేసే లారీలను గుర్తించి పెద్ద ఎత్తున జరిమానా విధించడం జరిగిం దని తెలిపారు.అందులో భాగంగా గతంలో హైడ్రా, జీహెచ్ఎంసీ,ఫారెస్ట్,హైలా వంటి సంబంధిత శాఖాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అక్కడ నిల్వ ఉన్న మురికినీటిని తరలించేందుకు వెంటనే ట్యాం కర్లను ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే జంతు కళేబరాలు వ్యర్థ పదార్థాలు వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరిగి ందని తెలిపారు.ఆ ప్రాంతంలో ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వాసన రాకుండా పర్యవేక్షణను బలోపేతం చేసి దీనికి అనుగుణంగా అధికారులచే మోటార్లు ఏర్పాటు చేసి నిల్వ ఉన్న మురికినీటిని తరలించడం జరిగింది అని తెలిపారు.అలాగే ఆటో నగర్ పారిశ్రామిక ప్రాంతంలోని కెమికల్,ఫర్టిలైజర్ గోడన్స్,మెకనికల్ షెడ్లులు అన్నీ తనిఖీ చేసి ఎవరైతే డ్రైనేజీ లైన్ల ద్వారా వ్యర్థ పదార్థాలు,రసాయనాలు పారబోస్తున్నారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.అలాగే అక్కడ ఒక



వాచ్మెన్ కూడా గతంలో నియమించడం జరిగిందని తెలిపారు.అలాగే ఎస్టిపి ప్లాంట్స్ కూడా నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు దాదాపు 90 శాతం పనులు నేనే చేయడం జరిగిందని కాలనీ వాసులకు గుర్తు చేశారు. కానీ కొందరు కాలనీ వాసులు సుధీర్ రెడ్డి ని విమ ర్శిస్తూ ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని కొన్ని గ్రూపులలో మాట్లాడడం తగదని హెచ్చ రించారు.కానీ ఏది ఏమైనా ఇట్టి డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల కాలనీ వాసులకు దుర్వాసన నుంచి విముక్తి కలిగిస్తానని హామీ ఇస్తున్నాను.ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మలా రెడ్డి,టంగుటూరి నాగరాజు, జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి,సంతోష్ గుప్తా, రవి, బాలరాజుతో పాటు డంపింగ్ యార్డ్ ప్రభావిత కాల నీల అధ్యక్షులు అంజయ్య గౌడ్, గోపికృష్ణరెడ్డి, రమేష్, రవి, విజయ, ప్రభాకర్, సాంబిరెడ్డి, రాజేష్, రంగా రెడ్డి, వాసు యాదవ్, గాలయ్య, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 14న కల్లుగీత వృత్తి - ఆధునీకరణ పై రాష్ట్ర సదస్సు

-పోస్టర్ ఆవిష్కరణ:

హైదరాబాద్, అక్టోబర్9(తెహెల్కా న్యూస్)



కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 69 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హైదరాబాదులోని సుందరయ్య కళా నిలయంలో ఉత్సవాలు, వృత్తిలో ఆధునీకరణ అంశంపై రాష్ట్ర సదస్సు అక్టోబర్ 14న జరుగుతుందని. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రశీ వ్యవసాయ మార్కెట్ యార్డు లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులు రాష్ట్రంలో 37వేల 381 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు వీరందరికీ ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని, వృత్తి చేసే వారందరికీ కంఠమయ్య రక్షణ కవచం ఇవ్వాలని కోరారు.ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లు గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామని, వృత్తిలో ఆధునీకరణ పద్ధతులు తీసుకువస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పిన దానిని ఆచరణలో అమలు చేసి చూపాలి. చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వా లని, జిల్లా కేంద్రాలలో నీరా, తాటి, ఈత ఉత్పత్తుల ప్రాజెక్టులను వెంటనే ప్రారంభించి ,గౌడ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పిం చాలని, పెన్షన్ 4వేలు, ఎక్సిగ్రేషియా పది లక్షలకు పెంచాలని, ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. ఇంకా రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు, వృత్తిలో ఆధునీకరణ గురించి చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు రాష్ట్ర సదస్సు 14వ తేదీన సుందరయ్య కళాని లయంలో నిర్వహిస్తున్నాము. దీనికి సొసైటీ అధ్య క్షులు, టి ఎఫ్ టి బాధ్యులు, గౌడ, గీత కార్మికులు, శ్రేయోభిలాషులు, కవులు, కళాకారు లు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింగం సత్త య్య గౌడ్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని సాం బయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్,పొన్నం అంజయ్య, శ్రీపతి తిరుపతి, ముక్కర పోశయ్య,సింగం బుచ్చయ్య, నేరెళ్ల రామయ్య, బొమ్మగాని కొండయ్య, పల్లె శ్రీనుప్రభాకర్ నేరెళ్ల రాజా, పల్లె సత్తయ్య ,మహేష్,బైరు లచ్చయ్య ,నేరెళ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై కానిస్టేబుల్ పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు పుస్తకాలు బహూకరణ

-ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్

(జనగామ అక్టోబర్ 9 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్టిఏ మెంబర్ అభి గౌడ్ తన కార్యాలయంలో గతంలో విద్యార్థులకు అందించిన విషయం తెలుసుకొని మాకు సహాయం చేయమని అడగగా దాదాపు 45 వెయిలా విలువ గల పుస్తకాలు రాచకొండ ప్రశాంత్ సహకారంతో SI, కానిస్టేబుల్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విదేశాలకు మెటీరియల్ అందజేసిన రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ x NSUI జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్

మాధవరం సుదర్శన్ రావు 6వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 9

కూకట్ పల్లి మూసాపేట్ గుడ్ షెడ్ రోడ్ అమాలి యూనియన్ ఆఫీస్ ప్రాంగణంలో యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ట్విన్ సిటీస్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ యూనియన్ ఆఫీసు మాజీ చైర్మన్ మాధవరం సుదర్శన్ రావు 6వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మాధవరం అభిలాష్ రావు, రామ్మోహన్ రావు, రఘునందన్ నేత, శ్రీధర్, దేవేందర్, వేణు, దినేష్, సాయి తదితరులు పాల్గొని పూలు మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

బండసోమారం గ్రామంలో పోషణ మాస కార్యక్రమం-విద్యార్థుల కు ఉచిత షూల పంపిణీ



తెహెల్కా న్యూస్ భువనగిరి09-10-2026.

బండసోమారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఈరోజు పోషణ మాసం సందర్భంగా అవ గాహన కార్యక్రమం నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటిక జంగయ్య.పంచాయతీ కార్యదర్శి పద్మా రెడ్డి,ఉప సర్పంచ్ రాజు,వార్డు సభ్యులు,అంగన్‌వా డీ టీచర్ అనుజ రాణి, తల్లిదండ్రులు, కార్యర్తలు,గర్భిణులు, బాలింతలు హాజర య్యారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూలను పంపిణీ చేశారు.

అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ,గా సి.హెచ్.రాజు బాధ్యతలు



ఎల్.బి.నగర్,అక్టోబర్ 09, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

సి.హెచ్ రాజు,ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, 09.10.2026 తేదీన మధ్యా హ్నం 14:05 గంటలకు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లా పూర్‌మెట్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్.హెచ్.ఓ)గా బాధ్యతలు స్వీకరించారు.

జీనియస్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



తెహెల్కా న్యూస్ భువనగిరి09-10-2026.

తెలంగాణ సాంస్కృతి సంప్రదా యాలకు ప్రతీకైనా బ్రతుకమ్మ పండుగ సంబరాలు శనివారం స్థానిక జీనియస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఒకచోట పెట్టి విద్యార్థులు ఉత్సాహంతో అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలు చిన్నారులు ధరించిన వేషాదరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి కార్యక్రమం అనంత రం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి రావణాసుర వద కార్యక్రమాలు నిర్వహించితల్లిదండ్రులకువిద్యార్థులకు పాఠశాల అధ్యాపక బృందానికి ముందస్తు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విసుచరిత,ఏవో జి రవి ఉపాధ్యాయ బృందం తదిత రులు పాల్గొన్నారు.

22వ వార్డులో ముమ్మరంగా సాగుతున్న బతుకమ్మ పండుగ ఏర్పాట్లు- కౌన్సిలర్ జాలిగం విష్ణేష్

తెహెల్కా న్యూస్ భువనగిరి09-10-2026.

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో పవి త్రంగా జరుపుకునే బతుకమ్మ పండుగకి సంబంధించి 22వ వా ర్డులో ఇందిరా నగర్,పోచమ్మ వాడ,న్యూ రామ్ నగర్ ప్రాంతా ల్లో స్థానిక కౌన్సిలర్ పారిశుధ్య పనులు చేయించడంతో పాటు బతుకమ్మ జరిపే ప్రదేశాల్లో లైట్లు వేయించడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాలకు అనుగుణంగా ప్రజ లు సంతోషంగా ఎలాంటి అసౌ కర్యం లేకుండా బతుకమ్మ పండుగ జరుపుకునేలాఏర్పాట్లు చేస్తున్నామని కౌన్సి లర్ తెలప డం జరిగింది.ఈ పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

పని భారం తగ్గించి కనీస వేతనం 26వేలు ఇవ్వాలి- ఇమ్రాన్

తెహెల్కా న్యూస్ భువనగిరి09-10-2026.

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో పనిచేస్తున్న శానిటేషన్,సె క్యూరిటీ గార్డ్స్ కార్మికులకు పని భారం తగ్గించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం సమా వేశం భువనగిరి జిల్లా హాస్పిటల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లా డుతూ.. జిల్లా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మి కులతో మెడికల్ కాలేజీలో పని చేయించడంతో సిబ్బంది తక్కు వ ఉండటంతో కార్మికులపై అద నపు భారం పడుతుందని,జిల్లా హాస్పిటల్ కార్మికులను ఇక్కడే పని చేయించేటట్టుగా అధికారు లు చర్యలు తీసుకోవాలని ఆయ న డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఏజెన్సీల కాల పరిమితి ముగిసి ఏడాదిన్నర గడుస్తున్న వాటిని రద్దు చేయకుండా పాత ఏజెన్సీ ల వారికే అనుమతులు పెంచు తూ పోవడం సబబు కాదని, ప్ర భుత్వ వైఖరి కారణంగా కార్మికు లు ఆర్థి కంగా



నష్టపోవడమే కా కుండా మోయలేని పని భారంతో తీవ్రమైన అనారోగ్యాలకు కార్మి కులకు గురవు తున్నారని అన్నారు. నాలుగున్నర సంవత్స రాలు గా ఆసుపత్రి ఎంతోనూతన భవ నాలు కొత్త కొత్త వార్డులు నెలకొ ల్పబడుతున్న వాటికి అనుగు ణంగా కార్మికుల సంఖ్య మాత్రం పెరగటం లేదని ఆరోపించారు. నూతన టెండర్లను పిలిచి కనీస వేతనం ప్రతి కార్మికునికి 26,000 ఇవ్వాలని ఇమ్రాన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సామల శోభన్ బాబు,మెడికల్ కార్మికులు లక్ష్మ మ్మ, నరసింహ,సులోచన,కృష్ణ వేణి,సోమ నరసయ్య,ఉమారా ణి,శారద, విజయ లక్ష్మి, లలిత, మహేందర్,హేమలత సురేఖ తదిత రులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రటరీ డిఎల్ఎస్ఎ శ్రీదేవి

అమీర్ హుస్సేన్ క్రైమ్ బ్యూరో చీఫ్ తెహెల్కా న్యూస్

వైదేహి ఆశ్రమంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం – 2026 గ్రాండ్ సెలబ్రేషన్ హైదరాబాద్: హైద రాబాద్‌లోని నాంపల్లిలోని సెషన్స్ డివిజన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డిఎల్ఎస్ఎ) ఆధ్వర్యంలో వైదేహి ఆశ్రమంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం – 2026 ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎ.శ్రీదేవి హాజర య్యారు.కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ బాలికల సంరక్షణ గృహాలకు చెందిన బాలికలు పాల్గొన్నారు. బాలికల హక్కులు, భద్రత, విద్య, సమాన అవకాశాలు, సాధికారత మరియు సమగ్రా భివృద్ధికి సంబంధించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రాథమిక లక్ష్యం.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎ. శ్రీదేవి మాట్లాడుతూ బాలికలు సమాజానికి అమూల్యమైన ఆస్తి అని, వారికి నాణ్య మైన విద్య, సమాన అవకాశాలు, రక్షణ, గౌరవ ప్రదమైన జీవితం అందేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉద్ఘాటించారు. బాలికల్లో సహజ సిద్ధమైన ప్రతిభను గుర్తించి ఆత్మవిశ్వాసంతో లక్ష్యసా ధనకు కృషి చేయాలని ఆమె సూచించారు. విద్య ద్వారా స్వావలంబన సాధించాలని, సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆమె కోరారు. భారత రాజ్యాంగం బాలికలకు హామీ ఇచ్చిన హక్కులు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, బాల్య వివా హాల నిరోధం, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం, బాలల హక్కుల పరిరక్షణ, ఉచిత న్యాయ సహాయం పొందే విధానాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి వేధింపులు, అన్యాయం, హక్కుల ఉల్లంఘన జరిగినా నిర్భయంగా సంబంధిత అధికారులను సంప్రదించాలని, అవసరమైనప్పుడు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుతుందని ఆమె సూచించారు. బాలికల భద్రత, ఆరోగ్యం, మానసిక ఉల్లాసం, మాన సిక వికాసానికి ప్రాధాన్యతనివ్వడం ప్రాధాన్యతను ఆమె నొక్కి చెప్పారు. బాలికల సంరక్షణ గృహాలలో సురక్షితమైన, ప్రేమపూర్వకమైన మరియు ప్రోత్సా హకరమైన వాతావరణాన్ని పెంపొందించడం వారి ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం సామాజిక బాధ్యతను పెంపొందించడానికి సహాయపడుతుందని ఆమె పేర్కొంది. బాలికలకు సమాన అవకాశాలు కల్పిం చాలని, విద్య, క్రీడలు, సంస్కృతి, ఇతర రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని ఆమె కోరారు. వేడుకల్లో భాగంగా హైదరాబాద్ జిల్లాలోని వివిధ కేర్‌హోమ్‌లకు చెందిన బాలికలు సాంస్కృతిక కార్య క్రమాలను ప్రదర్శించారు. నృత్యాలు, పాటలు ఇతర సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా వారు తమ ప్రతిభను ప్రదర్శించారు, ఇది ఈవెంట్‌కు హైలైట్‌గా మారింది. ముఖ్య అతిథి ఎ. శ్రీదేవి, బాలికల ప్రదర్శ నలను ప్రశంసించారు మరియు వారి విద్యతో పాటు కళలు మరియు సంస్కృతిలో వారి ప్రతిభను పెంపొంది ంచుకునేలా ప్రోత్సహించారు. బాలికల్లో ఆత్మ విశ్వా సం, సృజనాత్మకత, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఇలాంటి కార్య క్రమాలు దోహదపడతాయని ఆమె వ్యాఖ్యానించారు. ఈ కార్య క్రమంలో భాగంగా బాలికలతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి వారి హక్కులు, బాధ్యతలు, భవిష్యత్తు లక్ష్యాలపై అవగాహన కల్పించారు. బాలికల రక్షణ, సంక్షేమం మరియు సాధికారత కోసం ప్రభుత్వ శాఖలు, సంరక్షణ గృహాలు మరియు సంబంధిత సంస్థల మధ్య సమన్వయ ప్రయత్నాల ఆవశ్యకతను ఎత్తిచూపారు. ప్రతి బాలికకు సురక్షితమైన వాతా వరణం, నాణ్యమైన విద్య, ప్రతిభను ప్రదర్శిం చేందుకు తగిన అవకాశాలను అందించడంపై దృష్టి సారించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సిడిపిఓ) శ్రీనివాస్, విజయ భాస్కర్, సురేందర్ రెడ్డి (వైదేహి ఆశ్రమ అధ్యక్షుడు), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి), హైదరాబాద్ జిల్లాలోని వివిధ బాలికల సంరక్షణా గృహాల ప్రతి నిధులు, కేశవరెడ్డి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది), ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం -- 2026 వేడుకలు బాలికల హక్కుల పరిరక్షణ, విద్య, భద్రత, సాధికారత సమగ్ర అభివృద్ధికి సంబంధించిన అవగా హనను పెంపొందించాయి; భద్రత మరియు సమాన అవకాశాలతో కూడిన ప్రతి అమ్మాయికి ఉజ్వల భవిష్యత్తును నిర్ధారించడానికి సమాజం సమిష్టిగా పని చేయవలసిన అవసరాన్ని వారు నొక్కిచెప్పారు.



నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోక్సో కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష

నాగోల్,అక్టోబర్ 09, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురారి మోహన్ గౌడ్.

శుక్రవారం 09/10/2026న,నాగోల్ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన క్రైమ్ నంబర్ 1173/2020,ఐపిసి సెక్షన్లు 366, 376(2)(ఎన్), 342, 493, 506 మరియు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(శ్రీ) రెడ్ విత్ 6 కింద నమోదైన కేసులో (సెషన్స్ కేసు నంబర్: 409/2021), రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్‌లోని అత్యాచారం మరియు పోక్సో కేసుల విచారణ, పరి ష్కారం కోసం ఏర్పాటు చేసిన గౌరవనీయ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధించింది. నిందితుడికి విధించిన శిక్ష వివరాలు:గుంజి కోటేశ్వం రావు, తండ్రి: స్వర్గీయ సుబ్బారావు, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: బీసీ వడ్డెర, వృత్తి: మేస్త్రీ. నివాసం: శివాలయం వెనుక, నాగారం గ్రామం, కీసర మండలం, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా. శాశ్వత చిరునామా: మెయిన్ రోడ్, రామకృష్ణపురం, చీరాల పట్టణం మరియు మండలం, ప్రకాశం జిల్లా. 20 సంవత్సరాల జైలు శిక్ష విధించబడింది..రూ. 17,000 జరిమానా విధించబడింది.బాధితురాలికి రూ. 2,00,000 పరిహారం మంజూరు చేయబడింది. దర్యాప్తు అధికారులు వి. అశోక్ రెడ్డి, పోలీస్ ఇన్‌స్పెక్టర్, ఎల్.బి.నగర్, ప్రస్తుతం అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. రెండో దర్యాప్తు అధికారి పి.శ్రీధర్ రెడ్డి, ఏసీపీ,ఎల్.బి.నగర్; ప్రస్తుతం ఇంటెలిజెన్స్, మల్కాజిగిరిలో విధులు నిర్వహిస్తున్నారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు డి. రఘు, పి.సత్యనారాయణ, కృష్ణ ప్రసన్న,ఇతర సిబ్బ ంది,ఎం.రాజు సమన్ల విభాగం: జి.వెంకటేష్, డబ్ల్యూపీసీ చి.శివప్రియ, బ్రీఫింగ్ అధికారి పి.శోభ, లైజన్ అధికారి జి.మహేందర్,పర్యవేక్షణ అధికారి పి.నరసింహారెడ్డి, పై అధికారులు సిబ్బంది ప్రాసి క్యూషన్ తరఫున హాజరయ్యారు.ఇన్‌స్పెక్టర్, నాగోల్ పోలీస్ స్టేషన్



బీఆర్ఎస్ నేతల తీరుపై కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తీవ్ర ఆగ్రహం

అక్టోబర్ 09 కరీంనగర్ ప్రతినిధి తెహెల్కా న్యూస్ :

పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు సర్వస్వం గులాబీమయం చేసుకున్న బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు కాషాయ రంగును చూస్తే ఎందుకు కడుపుమంట వస్తోందని కరీంనగర్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయ కుల ద్వంద్వ వైఖరిని ఎత్తిచూపుతూ ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా మండిపడ్డారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ భవనాలు, పథకాలు, రోడ్లు, చివరికి ప్రతి ప్రభుత్వ చిహ్నాన్ని గులాబీ రంగుతో నింపేసినప్పుడు లేని తప్పు ఇప్పుడు కాషాయ రంగు కనిపిస్తేనే ఎందుకు వస్తోందని నిలదీశారు.ప్రజలు ఎవరి నమ్మకాల ప్రకారం వారు రంగులను వాడుకుంటే, దానికి కూడా రాజకీయ రంగు పులిమి బీఆర్ఎస్ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల అహంకార పాలనలో రంగుల రాజకీయాలు చేసిన ఆ పార్టీ నేతలకు, ఇప్పుడు ప్రజల్లో వస్తున్న మార్పును, ఆధ్యాత్మిక భావాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. "పదేళ్లు రాష్ట్రాన్ని గులాబీ మయం చేసినప్పుడు లేని అభ్యంతరం, ఇప్పుడు కిసాన్ నగర్ లోని జమ్మి గద్దె వద్ద కాషాయ రంగు కనిపిస్తేనే బీఆర్ఎస్ నాయ కులకు, ఇక్కడి నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ కు ఎందుకు వణుకు పుడుతుందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతల కడుపుమంటకు కారణం కాలం చెల్లిన వారి రాజకీయ భయమే అని ఇకనైనా సంకు చిత రాజకీయాలు మానుకుని, ప్రజల మనసులను గెలుచుకునే మార్గం చూసుకోవాలని ఆయన బీఆర్ఎస్ నాయతత్వానికి హితవు పలికారు.



బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 40వ స్టోర్ ప్రారంభం



హైదరాబాద్, అక్టోబర్ 9 తెహెల్కా న్యూస్



బాచుపల్లి–మియాపూర్ రోడ్డులోని అమీన్‌పూర్‌లో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తమ 40వ స్టోర్‌ను బుధవారం ఘనంగా ప్రారం భించింది. ప్రముఖ నటి వైష్ణవి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.దసరా, దీపావళి పండుగలు, వివాహ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని మహిళలు, పురుషులు, చిన్నారుల కోసం విభిన్న డిజైన్ల వస్త్రాలను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. కంచి పట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు, డిజైనర్ కుర్తాలు, ఫార్మల్ సూట్స్, చిన్నారుల పండుగ దుస్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా వైష్ణవి చైతన్య మాట్లాడుతూ కుటుంబం మొత్తానికి నచ్చే కలెక్షన్ ఇక్కడ ఉండటం విశేషమన్నారు. ఛైర్‌పర్సన్ పొట్టి వెంకటేశ్వర్లు, ఎండీ శీర్ణ రాజమౌళి, డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు పాల్గొని, నాణ్యమైన వస్త్రాలు అందించడమే లక్ష్యమని, ప్రారంభ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జనగామ మున్సిపల్ సాధారణ సమావేశం



(జనగామ అక్టోబర్ 9 తెహెల్కా న్యూస్ ప్రతినిది)

జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో 8వ కౌన్సిల్ సాధారణ సమావేశం పురపాలక సంఘ కాన్ఫరెన్స్ హాల్ యందు కడకంచి బాలమణి, చైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించబడినది. ఇట్టి సమావేశములో మొత్తం 34 ఎజెండా అంశములను ప్రవేశపర్చగా, 19 అంశములను కౌన్సిల్ ఆమోదించగా, 15 అంశములను వాయిదా వేయడం జరిగినది.ఇట్టి సమావేశములో సి. హెచ్. రాజశేఖర్, కమిషనర్ వైస్ చైర్మన్ బుష్ప పర్వతాలు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

కూకటపల్లి మైనార్టీ వైస్ చైర్మన్‌గా ఎండీ నయీం



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 9

కూకటపల్లి మైనార్టీ వైస్ చైర్మన్‌గా ఎండీ నయీం నాపై నమ్మకం ఉంచు నాకు ఈ బాధ్యతను అప్పజెప్పిన కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ కి, తెలంగాణ మైనార్టీ చైర్మన్ ఇఫ్రాన్ కి, జిల్లా మైనారిటీ చైర్మన్ అజీజ్ భాగ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు. కూక ట్‌పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాకు మద్దతుగా నిలిచిన మిత్రు లకు, శ్రేయోభిలాషులకు. మైనార్టీ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు, కూక ట్‌పల్లి నియోజకవర్గంలోని మైనారిటీల సంక్షేమం కోసం నేను ఎల్లవేళలా కృషి చేస్తాను కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఈ రోజు నన్ను ఈ స్థాయికి చేర్చిన నా స్నేహితుల నమ్మకాన్ని వమ్ము చేయనని మాట ఇస్తున్నాను.

బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం కేసీఆర్

(హైదరాబాద్ అక్టోబర్ 9 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే ఆటపాటల సాంస్కృతిక వైభవమే బతుకమ్మ పండుగ అని ఆయన పేర్కొన్నారు. పువ్వులనే దేవతగా కొలుస్తూ, ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల బతుకమ్మ పండుగ దేశంలోని సంప్రదాయ పండుగలన్నింటిలో ప్రత్యేకమైనదని కేసీఆర్ అన్నారు. తెలంగాణ జీవన విధానానికి, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సామాజిక సంస్కృతికి అద్దం పడుతూ ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవితాల్లో అంతర్భాగంగా నిలిచిందని పేర్కొన్నారు.

-తొమ్మిది రోజుల పాటు సందడి

ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే తొమ్మిది రోజుల పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య జరుగుతుందని కేసీఆర్ తెలిపారు. ఆడపడుచులు కుటుంబ సభ్యులు, పిల్లాపాపలతో కలిసి ఒకచోట చేరి బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో పండుగను ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని పూజిస్తూ, తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ ప్రజల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

-బతుకమ్మకు రాష్ట్ర పండుగ హోదా

తెలంగాణ తొలి ప్రభుత్వం బతుకమ్మకు రాష్ట్ర పండుగ హోదా కల్పించడంతో పాటు, ఆడబిడ్డలకు కానుకగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని కేసీఆర్ గుర్తుచేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ కేసీఆర్ మరోసారి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

దసరాకు టీజీఎస్ఆర్టీసీ 7 వేల ప్రత్యేక బస్సులు

-40శాతం అదనపు ఛార్జీలు



(హైదరాబాద్, అక్టోబర్ 9 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

దసరా పండుగ నేపథ్యంలో విద్యా సంస్థలకు సెలవులు రావడంతో ప్రజలు సొంతూళ్ల బాట పట్టారు. దీంతో నగరంలోని బస్టాండ్లలో భారీగా రద్దీ నెలకొంది. జేబీఎస్, ఎంబీబీఎస్ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. దసరాకు ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నేటి(శుక్రవారం) నుంచి 7 వేల స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపనుంది. ప్రత్యేక బస్సుల్లో 40 శాతం వరకు అదనపు ఛార్జీలను వసూలు చేయనున్నారు. కరీంనగర్ జోన్ నుంచి 3,533 స్పెషల్ బస్సులు, హైదరాబాద్ జోన్ నుంచి 2,155 ప్రత్యేక బస్సులు, గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1,312 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. ఈనెల 9, 10, 16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. తిరుగు ప్రయాణ రద్దీ దృష్ట్యా 25, 26 తేదీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఎంజీబీఎస్, జేబీఎస్ సహా ప్రధాన ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ప్రయాణికుల కోసం షెడ్స్, తాగునీరు, కుర్చీలు, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. ఎంపిక చేసిన ప్రత్యేక బస్సుల్లో మాత్రమే 1.5 రెట్లు వరకు సవరించిన టికెట్ ధరలు ఉండనున్నాయి. ఇక, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం యథావిధిగా అమలులో ఉండనుంది.

అక్టోబర్ 21పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

తెహెల్కా న్యూస్ భువనగిరి09-10-2026.



యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ యాదగిరి గుట్ట మండలం సైదాపూర్లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ను సందర్శించి,అక్టో బర్ 21న నిర్వహించనున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి సంబం ధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని గౌరవప్రదంగా, క్రమబద్ధంగా నిర్వహిం చేందుకు అవసరమైన ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరేడ్ నిర్వ హణ,బందోబస్తు,వేదిక ఏర్పాటు ఇతర మౌలిక సదుపాయాలు, కార్యక్రమానికి హాజరయ్యే అతి థులకు అవస రమైన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాల ని ఆదేశించారు. పోలీస్ అమర వీరుల త్యాగాల ను స్మరించుకునే ఈ కార్యక్రమా న్ని ఎలాంటి లోటుపాట్లు లేకుం డా విజయవంతంగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులు,సిబ్బంది సమన్వయంతో ప నిచేయాలని ఎస్పీ సూచించారు.

ప్రజాస్వామ్యానికి హృదయ స్పందన సమాచార హక్కు చట్టం: గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా





హైదరాబాద్, అక్టోబర్ 9 తెహెల్కా న్యూస్ :

సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి హృదయ స్పందన వంటిదని తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు. రవీంద్రభారతిలో సమాచార హక్కు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని 'సమాచార దర్పణం' బ్రోచర్ను ఆవిష్కరించారు.ముందస్తు సమాచార వెల్లడి, సకాలంలో సమాధానాలతో ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. ప్రతి దరఖాస్తు వెనుక ఒక సమస్య ఉంటుందని, పారదర్శకతతో పరిష్కరిం చాలని పిలుపునిచ్చారు. సమాచారాన్ని తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ అందుబాటులో ఉంచాల న్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 15 నెలల్లో 30 వేల కేసుల్లో 21 వేల కేసులు పరిష్కరి ంచామన్నారు. ఉత్తమ పనితీరు కనబరిచిన అధికా రులకు గవర్నర్ అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ సుభాష్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ అమలులో సూర్యాపేట జిల్లాకు అరుదైన గౌరవం రాష్ట్రంలోనే 'ఉత్తమ జిల్లా'గా ఎంపిక

-గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందజేత



సూర్యాపేట: అక్టోబర్9(తెహెల్కా న్యూస్)

సమాచార హక్కు చట్టం అమలులో సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. పారదర్శకమైన పాలన, వేగవంతమైన సమాచార వేదికగా నిలవడంతో సూర్యాపేటను "ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, శుక్రవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు .

-పారదర్శక పాలనకు దక్కిన గుర్తింపు

ప్రజాస్వామ్యంలో పౌరులకు సమాచార హక్కు చట్టం ద్వారా వేగవంతమైన, ఖచ్చితమైన సేవలు అందిస్తూ, వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సూర్యాపేట జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపింది. జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్టీఐ దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించడం వల్లే ఈ అరుదైన గుర్తింపు సాధ్యమైందని అధికారులు తెలిపారు.

-అభినందనల వెల్లువ

రాష్ట్రంలోనే అత్యుత్తమ జిల్లాగా ఎంపికై అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్కు జిల్లా అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు హృదయపూర్వక అభినందనలు తెలిపినారు. అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, ఆర్టీవో పురుషోత్తమ రెడ్డి, డిపిఆర్ఓ వల్లోజి శ్రీనివాసరావు, డి ఇ మల్లేశం, డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ సిహెచ్.అనిల్ కుమార్, ఇడి ఎస్ సి కార్పొరేషన్ ఉపేందర్, డిఎస్ డిఓ వెంకట్ రెడ్డి, డిఐఇఓ సులోచన రాణీ, జిఎమ్ ఇండస్ట్రీస్ భారతి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా శిశు వికలాంగులవయో వృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యం లో పోషణ మాసం ముగింపు









తెహెల్కా న్యూస్ భువనగిరి09-10-2026.

మహిళా శిశు వికలాంగులవయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో పోషణ మాసం ముగింపు కార్య క్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలలో అన్ని సేవలు అందు బాటులో ఉన్నాయని ప్రీ స్కూల్ పిల్లలు హాజరు శాతం పెంచాలని అదేశించారు.మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవీందర్ గర్భిణీ స్త్రీలు.ప్రభుత్వం నుండి అందించే అన్ని సేవలు అందుకో ని మంచి పోషకాహారం తీసుకుం టూ పండంటి బిడ్డలకు జన్మ ని వ్వాలని గర్భిణీ స్త్రీలను ఆశీర్వ దించారు.గ్రంథాలయ సంస్థల చైర్మెన్ అవేజ్ చిస్తీ మాట్లాడుతూ ప్రభుత్వం హమారా గర్భిణీ హ మారా జిమ్మేధర్ గా అంగన్వాడి టీచర్లు పనిచేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. డిపార్ట్మెంట్ ద్వారా లబ్దిదారు లయిన 20 మంది గర్భిణీలకు శ్రీమంతాలు 10 మంది పిల్లలకు అన్నప్రాసన.20 మంది పిల్లలను ఉయ్యాలలో వేయడం జరిగింది.అందరుఅంగ న్వాడి కేంద్రాలు ద్వారా పోషణ మాస సెప్టెంబర్ 9 నుండి అక్టోబ ర్ 8వరకు పోషణ మాసం యాక్టి విటీస్ చేసి డాష్ బోర్డు లో ఎక్కు వగా అప్లోడ్ చేసిన టీచర్లకు, న్యూట్రిషన్ ఛాంపియన్ గా మన జిల్లాలో 36 మంది అంగన్వాడి టీచర్లకి సన్మానం చేస్తున్నామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, ఫుడ్ సెక్యూ రిటీ ఆఫీసర్ స్వాతి. సీఈవోఆఫీ స్ సుధ.డిఎంహెచ్ఓ ఆఫీసు నుండి సత్యవతి.సిడిపిఓలు వెంకటరమణ. నాజీ. పారిజాత అన్వర్ ఉన్నిస సార్ బేగం తదిత రులు పాల్గొన్నారు.

నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ఆకట్టుకున్న ముందస్తు బతుకమ్మ వేడుకలు



నడిగూడెం ,అక్టోబర్ 9(తెహెల్కా న్యూస్)

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి వివిధ ఆకృతుల్లో రంగురంగుల పువ్వులతో విద్యార్థులు ఉల్లాసంగా బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహేష్ ప్రిన్సిపాల్ బుస సులోచన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ బోనాలు గుర్తింపు తెచ్చాయని విద్యార్థులకు 9 రోజులు నిర్వహించే బతకమ్మ ప్రాసస్తాన్ని వివరించారు. విద్యార్థులు స్వయంగా 100కు పైగా బతుకమ్మలను పేర్చి సందడి చేశారు అనంతరం స్థానిక చౌదరి చెరువు లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి రజియా భవాని జ్యోతి,మల్లిక , వీరకుమారి సాజిదా విజయ స్వప్న నాగమణి రాంబాబు సైదులు నాగరాజు సిరాజ్ పాల్గొన్నారు.

శ్రీ జోగుళాంబ కల్యాణోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



హైదరాబాద్, అక్టోబర్ 9 తెహెల్కా న్యూస్

అలంపూర్ శ్రీ జోగుళాంబ అమ్మవారి కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఘనంగా ఆహ్వానించారు.ఈ నెల 16న జరగనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే అమ్మవారి కల్యాణోత్సవానికి రావాలని కోరుతూ గద్వాల సంస్థాన వారసుడు కృష్ణ రామభూపాల్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, ఆలయ ఈవో దీప్తి ,జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.అష్టాదశ శక్తిపీఠాలలో ఒకటైన జోగుళాంబ ఆలయంలో కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు సీఎంకు వివరించారు. కార్యక్రమానికి హాజరుకావాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారు.

బిజినెస్

జొమాటోలో జాబ్ వదిలేసింది... ఇప్పుడు నెలకు రూ. 2 లక్షలకు పైగా సంపాదిస్తోంది!



స్థిరమైన నెలవారీ వేతనం లభించే ఉద్యోగాన్ని వదిలి, స్వయంకృషితో కెరీర్‌ను నిర్మించుకోవడం అనేది ఆర్థికపరంగా ఒక సాహసోపేతమైన నిర్ణయం. ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటోలో పనిచేసిన ఓ యువతి అటువంటి నిర్ణయమే తీసుకుని, నేడు అద్భుతమైన విజయంతో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. కేవలం ఒకే ఆదాయ వనరుపై ఆధారపడకుండా, నాలుగు విభిన్న మార్గాల ద్వారా సెప్టెంబర్ నెలలో ఏకంగా రూ. 2.28 లక్షలు ఆర్జించి పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.వర్ష అనే యువతి ఐదు నెలల క్రితం జొమాటోలో తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. తన రూ. 50,000 నెల జీతాన్ని వదిలి, ఇప్పుడు అంతకుమించి ఎలా సంపాదిస్తున్నారో వివరిస్తూ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో పంచుకున్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎంతోమందిని ఆకర్షిస్తోంది. టెక్నాలజీకి సంబంధించిన కంటెంట్ రూపొందించడం నుంచి బ్రాండ్లతో కలిసి పనిచేయడం, ఇతరులకు శిక్షణ ఇవ్వడం, రిమోట్ సేల్స్ వంటి విభిన్న మార్గాల్లో ఆమె ఆదాయం పొందుతున్నారు.వర్ష ఆదాయంలో అధికభాగం టెక్నాలజీ యూజర్-జనరేటెడ్ కంటెంట్ (టెక్ యూజీసీ) నుంచే వచ్చింది. దీని ద్వారా ఆమె సెప్టెంబర్‌లో రూ. 1,00,900 సంపాదించారు. యాప్స్, సాఫ్ట్‌వేర్ వంటి టెక్ ఉత్పత్తుల గురించి ట్యుటోరియల్స్, డెమోలు, వివరణాత్మక వీడియోలు రూపొందించడమే టెక్ యూజీసీ.

హైదరాబాద్ మార్కెట్లోకి రాయల్ ఎన్‌ఫీల్డ్ 'ఫ్లయింగ్ ఫ్లీ' ఎలక్ట్రిక్ బైక్



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్, ఎలక్ట్రిక్ వాహన రంగంలోకి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. తన ప్రత్యేక ఎలక్ట్రిక్ మొబిలిటీ బ్రాండ్ 'ఫ్లయింగ్ ఫ్లీ' నుంచి అత్యాధునిక 'జ6' మోడల్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్‌ను హైదరాబాద్ మార్కెట్లో అధికారికంగా విడుదల చేసింది. బెంగళూరు తర్వాత ఈ బైక్ అందుబాటులోకి వచ్చిన రెండో భారతీయ నగరంగా హైదరాబాద్ నిలిచింది. 2026 అక్టోబర్ 9 నుంచి నగరంలో దీని అమ్మకాలు, సర్వీస్ కార్యకలాపాలు అందుబాటులో ఉంటాయి. నగరంలోని వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు కంపెనీ 'హబ్-అండ్-స్పోక్' మోడల్‌ను అనుసరిస్తోంది. ఇందులో భాగంగా ఎర్రగడ్డ మెయిన్ రోడ్‌లో కంపెనీ తన సొంత ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ఏర్పాటు చేసింది. ఇక్కడ ప్రత్యేకమైన సాంకేతిక సేవలు అందుబాటులో ఉంటాయి. వీటితో పాటు వనస్థలిపురంలోని టారస్ మోటార్స్, హైటెక్ సిటీలోని బోల్ట్ మోటార్‌సైకిల్స్ ఎల్ఎల్‌పి, కొండాపూర్‌లోని ఎస్‌వీఆర్ మోటార్స్ అనే మూడు భాగస్వామ్య అవుట్‌లెట్ల ద్వారా సాధారణ సర్వీసింగ్, నిర్వహణ సేవలను అందిస్తోంది. అంతేకాకుండా, ప్రతి బైక్‌తో పాటు 24 రోడ్‌సైడ్ అసిస్టెన్స్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నారు. హైదరాబాద్‌లో ఈ బైక్ ఎక్స్-షోరూమ్ ధరను రూ. 2.79 లక్షలుగా నిర్ణయించారు. అయితే, వినియోగదారుల వెసులుబాటు కోసం 'బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్' ఆప్షన్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ విధానంలో బ్యాటరీ మినహాయించి కేవలం రూ. 1.99 లక్షలకే బైక్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఈ మోటార్ సైకిల్ స్టార్మ్ బ్లాక్, ఫ్లీ గ్రీన్, పారాచూట్ వైట్ అనే మూడు ఆకర్షణీయమైన రంగుల్లో లభిస్తుంది. 1940ల నాటి క్లాసిక్ ఫ్లయింగ్ ఫ్లీ మోటార్‌సైకిల్ నుంచి స్ఫూర్తి పొంది, ఆకట్టుకునే నియో-రెట్రో డిజైన్‌తో దీన్ని రూపొందించారు. ఇందులో 3.91 ఎఔష్ట లిథియం-అయాన్ బ్యాటరీ ప్యాక్, 15.4 ఎఔ శక్తిని, 60 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేసే శక్తివంతమైన ఎలక్ట్రిక్ మోటార్‌ను అమర్చారు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 154 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ స్పష్టం చేసింది. కేవలం 3.7 సెకన్లలో 0-60 కి.మీ. వేగాన్ని అందుకునే ఈ బైక్, గంటకు 115 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణిస్తుంది. గూగుల్ మ్యాప్స్ మిర్రరింగ్ సపోర్ట్ చేసే సర్క్యులర్ టచ్ ఎనేబుల్డ్ ఎఖీ కన్సోల్, క్రూయిజ్ కంట్రోల్, ఐదు రైడింగ్ మోడ్స్ (ఎకో, రెయిన్, హైవే, స్పోర్ట్, కస్టమ్), కార్నరింగ్ ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్, థెఫ్ట్ అలర్ట్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఇటీవల యూరప్, యూకే మార్కెట్లలోనూ ప్రవేశించిన ఈ బైక్‌కు బెంగళూరులో విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో దశలవారీగా దేశవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికలో భాగంగా ఇప్పుడు హైదరాబాద్ మార్కెట్లో ప్రవేశపెట్టారు.

కియా కార్లపై అదిరిపోయే ఆఫర్.. మూడేళ్ల తర్వాత 75% బైబ్యాక్ గ్యారెంటీ!



ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా ఇండియా, తమ వినియోగదారులకు ఓ అద్భుతమైన అవకాశాన్ని అందిస్తోంది. తన ప్రజాదరణ పొందిన 'అష్యూర్డ్ బైబ్యాక్ ప్రోగ్రామ్' పరిధిని మరింత విస్తరించింది. ఈ పథకం కింద, కియా కారు కొనుగోలు చేసిన కస్టమర్లు తమ వాహనం రీసేల్ వాల్యూ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నిర్ణీత గడువు తర్వాత కంపెనీయే ఆ కారును తిరిగి కొనుగోలు చేసి, దాని విలువలో గణనీయమైన మొత్తాన్ని యజమానికి తిరిగి చెల్లిస్తుంది.ఈ విస్తరించిన పథకం ప్రకారం, పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, హైబ్రిడ్ వంటి ఇంటర్నల్ కంబశ్చన్ ఇంజిన్ మోడళ్లపై మూడేళ్ల తర్వాత 75% వరకు అష్యూర్డ్ బైబ్యాక్ విలువను కియా అందిస్తోంది. అదే సమయంలో, ఎలక్ట్రిక్ వాహనాల పై మూడేళ్ల తర్వాత 70% వరకు బైబ్యాక్ విలువకు హామీ ఇస్తోంది. గతంలో సైరోస్ ఈవీ లాంచ్ సందర్భంగా 80% వరకు బైబ్యాక్ ప్రకటించినప్పటికీ, విస్తరించిన ప్రోగ్రామ్‌లో భాగంగా దీన్ని 70%కి సవరించారు.ఏయే మోడళ్లకు వర్తిస్తుంది?ఈ అష్యూర్డ్ బైబ్యాక్ ప్రోగ్రామ్ కియా లైనప్‌లోని సోనెట్, సైరోస్, సెల్టోస్, కారెన్స్, కారెన్స్ క్లావిస్, సొరెంటో వంటి ప్రముఖ మోడళ్లకు అందుబాటులో ఉంటుంది. అయితే, పూర్తిగా విదేశాల నుంచి దిగుమతి చేసుకునేకార్నివాల్, ఈవీ9, ఈవీ6 మోడళ్లకు ఈ పథకం వర్తించదు.

స్పోర్ట్స్

కోహ్లీ ఇప్పుడు మరింత ప్రమాదకారి.. ఏబీ డివిలియర్స్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుత ఫామ్‌పై దక్షిణాఫ్రికా దిగ్గజం, అతడి ఆప్తమిత్రుడు ఏబీ డివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 2016లో ఐపీఎల్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లీ కనబరిచిన అద్భుతమైన ఫామ్ కంటే ఇప్పుడు ఇంకా మెరుగ్గా ఆడుతున్నాడని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం కోహ్లీ ఎంతో స్వేచ్ఛగా, రిలాక్స్‌డ్‌గా బ్యాటింగ్ చేస్తున్నాడని, అదే అతడి అసలైన బలమని పేర్కొన్నాడు."ఇది 2016 కంటే మెరుగైన వెర్షన్ అని నేను కచ్చితంగా భావిస్తున్నాను. ఎందుకంటే అతడు చాలా రిలాక్స్‌డ్‌గా ఉన్నాడు. మైదానంలో స్వేచ్ఛగా ఉన్నట్టు కనిపిస్తున్నాడు. ఈ మార్పు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నుంచే కనిపించింది. మధ్యలో కొన్నాళ్లు పాత అలవాట్లకు వెళ్లినా, ఇప్పుడు వాటిని పూర్తిగా వదిలేశాడు" అని వివరించాడు. "కోహ్లీలో ప్రజలకు తెలియని మరో కోణం ఉందని నేను ఎప్పుడూ చెబుతుంటాను. ఇప్పుడు ఆ కోణం మరింతగా బయటకు వస్తోంది. అతడు ఇతరులపై ఎక్కువ దృష్టి పెడుతున్నాడు" అని ఏబీడీ పేర్కొన్నాడు. డివిలియర్స్ ప్రశంసలకు తగ్గట్టుగానే కోహ్లీ ఇటీవలి ప్రదర్శనలు ఉన్నాయి. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ తన 55వ వన్డే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత 25 ఇన్నింగ్స్‌లలో 50.44 సగటుతో 1261 పరుగులు చేశాడు. ఇందులో ఐదు సెంచరీలు, ఏడు అర్ధసెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతడి ఆటలో దూకుడు పెరిగింది, సిక్స్‌లు ఎక్కువగా కొడుతున్నాడు.తదుపరి ప్రపంచకప్ తన చివరిదని కోహ్లీ ఇటీవల ప్రకటించడం తెలిసిందే. టెస్టులు, టీ20 ఫార్మాట్‌ల నుంచి రిటైరై, కేవలం వన్డేలు, ఐపీఎల్‌పైనే దృష్టి సారించిన తర్వాత కోహ్లీ ఈ కొత్త అవతారంలో కనిపిస్తున్నాడు.

నేను ఏ మతాన్ని కించపరచలేదు: ఇర్ఫాన్ పఠాన్

భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్, తన పేరుతో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న నకిలీ వార్తలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తాను ఏ మతాన్ని కించపరిచేలా ఎప్పుడూ మాట్లాడలేదని స్పష్టం చేశాడు. కొంతమంది కేవలం వ్యూస్ కోసం, ఎలాంటి ఆధారం లేకుండా తన పేరును వాడుకుంటూ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో పేర్కొన్నాడు. "నా పేరుతో ఆధారం లేకుండా, కేవలం వ్యూస్ కోసం ఫేక్ న్యూస్ సర్క్యులేట్ అవుతోంది. దయచేసి ఎవరూ నమ్మవద్దు, షేర్ చేయవద్దు" అని ఇర్ఫాన్ తన పోస్టులో కోరాడు. తన నుంచి అధికారికంగా సమాచారం వస్తే తప్ప, ఇతర వార్తలను విశ్వసించవద్దని అభిమానులకు విజ్ఞప్తి చేశాడు. "నేను నా మతంతో సహా ఏ మతాన్ని కూడా ఎప్పుడూ కించపరచలేదు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మే ముందు లేదా ఇతరులకు పంపే ముందు వాస్తవాలను సరిచూసుకోవాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను" అని ఇర్ఫాన్ వివరించాడు. ఈ మేరకు అతడు చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.

పదేళ్ల తర్వాత టెస్టుల్లోకి.. చెత్త రికార్డుతో నిరాశపరిచిన ఆసీస్ బ్యాటర్



ఆస్ట్రేలియా క్రికెటర్ నిక్ మ్యాడిన్సన్ దాదాపు పదేళ్ల తర్వాత టెస్టు క్రికెట్‌లోకి పునరాగమనం చేశాడు. అయితే, ఈ ఎమోషనల్ కమ్‌బ్యాక్ అతనికి తీవ్ర నిరాశను మిగిల్చింది. దక్షిణాఫ్రికాతో డర్బన్‌లో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 33 బంతులు ఎదుర్కొని పరుగులేమీ చేయకుండా డకౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో ఒక చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు.శుక్రవారం మొదలైన ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ మార్కో యన్సెన్ బౌలింగ్‌లో మ్యాడిన్సన్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఫలితంగా, టెస్టు క్రికెట్‌లో అత్యధిక బంతులు ఎదుర్కొని డకౌటైన ఆస్ట్రేలియా ఓపెనర్‌గా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు డేవిడ్ వార్నర్ (22 బంతులు) పేరిట ఉండేది. అంతేకాకుండా, 21వ శతాబ్దంలో ఒక టెస్ట్ ఓపెనర్ ఆడిన అత్యంత సుదీర్ఘ డకౌట్ ఇన్నింగ్స్ కూడా ఇదే కావడం గమనార్హం. 34 ఏళ్ల మ్యాడిన్సన్ చివరిసారిగా 2016 డిసెంబర్‌లో టెస్టు మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత 2025లో అతనికి వృషణాల క్యాన్సర్ నిర్ధారణ అయింది. కీమోథెరపీ తీసుకుని, వ్యాధిని జయించి మళ్లీ దేశవాళీ క్రికెట్‌లో రాణించి జట్టులోకి వచ్చాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (9) కూడా త్వరగానే ఔటయ్యాడు. క్యాన్సర్‌పై పోరాడి గెలిచి జట్టులోకి వచ్చిన మ్యాడిన్సన్ కథ స్ఫూర్తినిచ్చినా, మైదానంలో అతను నమోదు చేసిన ఈ చెత్త రికార్డు అతని పునరాగమనానికి చేదు జ్ఞాపకంగా మారింది.

‘మయూఖ’ మూవీ రివ్యూ



కొత్త కథలతో అలరించే స్క్రీన్‌ప్లేతో సినిమాలు వస్తే తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తుంటారు. ఇందులో ముఖ్యంగా మర్డర్ మిస్టరీ, సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రాలకు ఎక్కువగా ప్రేక్షకాదరణ ఉంటుంది. ఈ జాబితాలోనే ఈ కాన్సెప్ట్‌తో రూపుదిద్దుకున్న చిత్రమే ‘మయూఖ’ పాయల్ చెంగప్ప టైటిల్ రోల్‌లో నటించిన ఈ చిత్రం ఈ శుక్రవారం విడుదలైంది. మర్డర్ మిస్టరీ, సైకలాజికల్ ఇన్విస్టిగేషన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రేక్షకులను అలరించే అంశాలున్నాయా? ‘మయూఖ’ ప్రేక్షకులను థ్రిల్స్‌ని పంచిందా? లేదా సమీక్షలో తెలుసుకుందాం. మయూఖ (పాయల్ చెంగప్ప) ఒక సాధారణ బ్యాంక్ ఉద్యోగిని. రాత్రి వేళల్లో తన అపార్ట్‌మెంట్‌లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తనను వెంబడిస్తున్నట్లు, భయపెడుతున్నట్లు అనిపించడంతో.. పోలీసులను ఆశ్రయిస్తుంది. పోలీసులు ఆమెది భయంతో కూడిన భ్రమ అని కొట్టిపారేయడంతో చేసేది లేక ఆమె ప్రాణభయంతో మరో అపార్ట్‌మెంట్‌కు మారుతుంది. ఈ సమయంలోనే నగరంలో ఒక సైకో కిల్లర్ మహిళలను లక్ష్యంగా చేసుకుని చేసి కిడ్నాప్ చేయడంతో పాటు వారి శరీర భాగాలను అతి కిరాతకంగా నరికి చంపి ఓ ప్లాస్టిక్ కవర్‌లో బయట పారేస్తుంటాడు. అనుకోకుండా మయూఖ ఓ హత్య కేసులో ఇరుక్కుంటుంది? మరి నగరంలో జరుగుతున్న ఈ వరుస హత్యలకు, మయూఖకు ఉన్న సంబంధం ఏమిటి? తనను వెంటాడుతున్న వ్యక్తి, ఈ సైకో కిల్లర్ ఒక్కరేనా? ఈ క్రైమ్ మిస్టరీని పోలీసులు ఎలా ఛేదించారు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.దర్శకుడు ఓ విభిన్నమైక కాన్సెప్ట్ చుట్టు ఈ మర్డర్ మిస్టరీ సైకలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంతో స్క్రీన్‌ప్లేను అల్లుకున్నాడు. ఇప్పటి వరకు తెలుగులో ఎన్నో సైకో కిల్లర్ నేపథ్య కథలు వచ్చినప్పటికి ఎందులో రాని ఓ కొత్త పాయింట్‌ను దర్శకుడు శ్రీతేజ్ ఈ చిత్రంలో డీల్ చేశాడు. సినిమా కథ ప్రారంభం కూడా సినిమా విడుదల రోజే జరుగుతున్నట్లు చూపించడం కొత్తగా అనిపించింది. సినిమాలోని ప్రతి సన్నివేశంలో ఉత్కంఠను రేకెత్తించే విధంగా సన్నివేశాలను అల్లుకున్నాడు. ఇంట్రెస్టింగ్ అండ్ థ్రిల్లింగ్ ట్విస్టులతో సస్పెన్స్ ను మెయింటైన్ చేస్తూ ఆడియన్స్ ను లాక్ చేయడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. ఫస్ట్ హాఫ్ కాస్త కన్ఫ్యూజింగ్ గా అనిపించినా సెకండాఫ్‌లో వచ్చే స్క్రీన్ ప్లే లో అక్కడక్కడా కొన్ని లాజిక్స్ మిస్ అయ్యాయనే ఫీల్ కలిగినా...అసలు స్టోరీ అంతా సెకండ్ హాఫ్ లోనే ఉండటంతో అప్పటివరకు ఓపిక పట్టాలి. సినిమాలోని కీలక మలుపుల తర్వాత అసలు ఆ సైకో కిల్లర్ ఎవరనేది క్లైమాక్స్ లో రివీల్ అయినప్పుడు మాత్రం ఆడియన్స్ కు ఒక సాలిడ్ థ్రిల్.. దొరుకుతుంది. ఆ ఎండ్ షాకింగ్ సస్పెన్స్ ఏంటో తెలియాలంటే మాత్రం కచ్చితంగా స్క్రీన్ మీద చూడాల్సిందే. దర్శకుడు పతాక సన్నివేశాల్లో పార్ట్-2కు కూడా లీడ్ ఇవ్వడం థ్రిల్లింగ్‌గా అనిపిస్తుంది. ఓ మహిళా బ్యాంక్ ఉద్యోగి చుట్టు తిరిగే ఈ కథలో దర్శకుడు క్రియేట్ చేసిన ప్రతి పాత్రను స్క్రీన్‌ప్లే అనుగుణంగా ప్రవేశపెట్టాడు. ప్రతి పాత్ర మీద ఆ పాత్రే క్రైమ్ చేశారేమో అనే సందేహం కలిగేలా దర్శకుడు స్క్రీన్‌ప్లే అల్లుకున్నాడు. అసలు సైకో కిల్లర్ మర్డర్ చేశాడా? లేక దెయ్యం ఉందా? లేదా హీరోయిన్ మానసిక పరిస్థితి వల్ల ఇదంతా జరుగుతుందా? అనే కన్‌ఫ్యూజన్‌తో కథనాన్ని ఆసక్తికరంగా నడిపించాడు. పరిమిత బడ్జెట్‌తో.. ఆకట్టుకునే కథ, కథనాలతో తెరకెక్కిన ‘మయూఖ’ మర్డర్ మిస్టరీ, ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రాలను ఇష్టపడే వారికి పూర్తి సంతృప్తి నిస్తుంది. అయితే దర్శకుడు సైకో కిల్లర్ మనుషులను చంపే విధానాన్ని అతి కిరాతకంగా చూపించడం సున్నిత మనస్కులకు నచ్చదు. అలాంటి వారు ఈ సినిమాకు దూరంగా ఉండటమే బెటర్. ప్రధాన పాత్రలో మయూఖగా నటించిన పాయల్ చెంగప్ప తన పాత్రకు న్యాయం చేసింది. అయితే కొన్ని సన్నివేశాల్లో తడబడింది. సన్నివేశాల్లో ఉన్న బలం ఆ లోపాన్ని తెలియనివ్వలేదు. మిగతా నటీనటులు కూడా తమ పాత్రలకు తగ్గట్టుగా నటన కనబరిచారు.సిబీ మాథ్యూ అలెక్స్ అందించిన నేపథ్య సంగీతం ప్రతి సన్నివేశంలో థ్రిల్లర్ మూడ్‌ను క్రియేట్ చేసింది. సినిమాటోగ్రఫీ కథలో ఇన్‌వాల్వ్ అయ్యేలా చేసింది. నిర్మాణ విలువలు బాగున్నాయి. కొన్ని లాజిక్ లేని సన్నివేశాలను, తొలి భాగంలో ఉండే చిన్నపాటి ల్యాగ్‌ను పక్కన పెడితే, క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్స్ ఇష్టపడే ప్రేక్షకులకు ‘మయూఖ’ డీసెంట్ సస్పెన్స్ మర్డర్ మిస్టరీ..

ప్రభాస్ ‘ఫౌజీ’ వచ్చేది అప్పుడేనా..?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న చిత్రం ‘ఫౌజీ’ విడుదల తేదీలో మార్పు జరిగినట్టు తెలుస్తోంది. ముందుగా ఈ చిత్రాన్ని 2026 డిసెంబర్‌లో విడుదల చేయాలని భావించినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం.. 2027 మార్చి 18న థియేటర్లలోకి తీసుకురావాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 23న ఒక ప్రత్యేక టీజర్‌ను విడుదల చేసి, అదే రోజున అధికారిక విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కథలో అత్యంత కీలకమైన ఇంటర్వెల్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. అక్టోబర్ 12తో ప్రస్తుత షెడ్యూల్ ముగియనుండగా, చిన్న విరామం తర్వాత నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15 వరకు మరో షెడ్యూల్ జరగనుంది. ఈ షెడ్యూల్‌లో క్లైమాక్స్ సహా మిగిలిన ప్రధాన సన్నివేశాలను పూర్తి చేసి, విస్తృతమైన పోస్ట్-ప్రొడక్షన్ పనులను ప్రారంభించాలని చిత్రబృందం భావిస్తోంది.ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ ఈ సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ‘బాహుబలి’ తర్వాత ఇది పూర్తిగా భిన్నమైన స్థాయిలో ఉంటుందని, ఈ సినిమాను ప్రేక్షకులు తమ జీవితాంతం గుర్తుంచుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరింత మెరుగైన అవుట్‌పుట్ కోసమే విడుదల తేదీని వాయిదా వేసినట్లు ఆయన మాటల ద్వారా స్పష్టమవుతోంది.ఈ చిత్రంలో ప్రభాస్ ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాతో ఇమాన్వి కథానాయికగా పరిచయం అవుతుండగా, సజ్జద్ డెలాఫ్రూజ్, మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇదే సమయంలో, ప్రభాస్ నటిస్తున్న మరో భారీ చిత్రం ‘స్పిరిట్’ కూడా 2027 మార్చిలోనే విడుదలయ్యే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే, ఒకే నెలలో ప్రభాస్ రెండు సినిమాలతో అభిమానులకు డబుల్ ట్రీట్ ఇవ్వడం ఖాయం. అయితే, ‘ఫౌజీ’పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

డిసెంబర్ 4న నితిన్ ‘అలియాస్ రుక్మిణి’

రుక్మిణి ఎవరో అక్టోబర్ 13న తెలుస్తుందట!

టాలీవుడ్ హీరో నితిన్ నటిస్తున్న కొత్త సినిమా ‘అలియాస్ రుక్మిణి’ విడుదల తేదీ ఖరారైంది. దర్శకుడు మురళీ కాంత్ దేవసోత్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ ‘యునానిమస్ ప్రొడక్షన్స్’ శుక్రవారం ప్రకటించింది. అయితే సినిమాలో రుక్మిణి ఎవరు? అనే ప్రశ్నకు అక్టోబర్ 13న సమాధానం చెబుతామని మేకర్స్ ఆసక్తి పెంచారు.ఈ సినిమాను ప్రముఖ హీరో నాని సమర్పిస్తున్నారు. దీప్తి గంటా నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. ఈ వీడియోలో నాని, దర్శకుడు మురళీ కాంత్ సినిమా కథ గురించి మాట్లాడుకుంటున్నట్లు చూపించారు. ఇది కృష్ణుడి కథ అని దర్శకుడు చెప్పగానే నాని ఆసక్తిగా వింటాడు. అయితే గ్లింప్స్‌లో కనిపించిన పుస్తకాలన్నీ రుక్మిణి రాసినవేనని తెలుసుకుని.. “ఈ రుక్మిణి ఎవరు?” అని అడుగుతాడు. అప్పటివరకు నిద్రపోతున్న నితిన్ మేల్కొని “రుక్మిణి నా భార్య” అని చెప్పడంతో గ్లింప్స్ ముగుస్తుంది.ఈ సినిమా తొలి షెడ్యూల్ షూటింగ్ సెప్టెంబర్‌లో పూర్తయింది. పది రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో నితిన్‌తో పాటు సాయికుమార్, హర్షవర్ధన్, ఇతర ముఖ్య నటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com